# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 27 ఫిబ్రవరి 2025


## అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం, ఫిబ్రవరి 26ప్రభాతవార్త :



ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా అన్నమయ్య జిల్లాలో భూసమస్యలు ఎక్కువగా ఉన్నాయని భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

## శ్రీ గవి మల్లేశ్వస్వామి వారిని దర్శించుకున్న మంత్రి

చిన్నమండెం, ఫిబ్రవరి 26 ప్రబాతవార్త :

మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మహాశివరాత్రి సందర్భంగా బుధవారం చిన్నమండెం మండలంలోని శ్రీ గవి మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మ జాతరలో సామాన్య భక్తులకే పెద్దపీట

**అనంతపురం గంగమ్మ జాతరలో భక్తులకు అన్ని వసతులు కల్పించాలి**

**భక్తులకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి**

**శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి**

**ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం గట్టి నిగా పెట్టాలి**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

లక్కిరెడ్డిపల్లె; ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



అనంతపురం శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ జాతరలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చక్కగా చేపట్టాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డిపల్లె గంగమ్మ జాతర సందర్భంగా గంగమ్మ దేవస్థానం నందు భక్తుల వసతులకు సంబంధించి వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 28 నుంచి మార్చి 2 వ తేదీ వరకు లక్కిరెడ్డిపల్లి మండలం, అనంతపురంలో జరిగే శ్రీ గంగమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ముందస్తు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి గంగమ్మ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు నీటి సమస్య తలెత్తకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అవసరమేరకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులకు సూచించారు. జాతర సందర్భంగా 24 గంటలు విద్యుత్ ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఎక్కువ సంఖ్యలో జాతరకు హాజరవుతారని వారికి వైద్య పరమైన సమస్యలు తలెత్తకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రస్తుత వేసవి కాలంలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారులకు సూచించారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని అన్ని దేవాలయాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. శివరాత్రి మహోత్సవాలు సందర్భంగా అన్ని శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి భక్తులకు మెరుగైన రవాణా సౌకర్య కల్పించడం జరిగిందన్నారు. గంగమ్మ తల్లి ఆలయ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారులకు సూచించారు. అనంతపురం గంగమ్మగుడికి ప్రహరీ గోడ నిర్మించేందుకు, మరియు ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి త్వరలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈసారి జరిగే గంగమ్మ జాతరలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి అనంతపురం గంగమ్మ జాతరను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసులు ,మండల తెదేపా ఇంచార్జ్ మదన్మోహన్, సీఐ కొండారెడ్డి, రవీంద్ర బాబు,తహసీల్దార్ యోగంజినేయులు, ఎంపిడిఓ రెడ్డయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ కిషోర్, కోనంపేట ప్రాథమిక సిద్దయ్య, డాక్టర్ నిలోఫర్ బేగం, విద్యుత్ శాఖ ఏడి, ఏఈ హరినాథ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి

రాయచోటి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మహాశివరాత్రి సందర్భంగా రాయచోటి పట్టణంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామివారికి బుధవారం మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం, వేదమంత్రోచ్చారణలతో మంత్రివర్యులను స్వామివారి చెంతకు తీసుకెళ్లారు. అనంతరం ఆలయ మండపంలో అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు అందించి వేదాశ్వీరచనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాయచోటి పట్టణంలోని శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. వీరభద్ర స్వామి ఉత్సవాలకు కర్ణాటక ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు అధిక సంఖ్యలో రావడం జరుగుతుందని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో త్రాగు, సాగు నీటి సమస్య పరిష్కారానికి త్వరలో శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. నా పైన ఎంత నమ్మకంతో గెలిపించిన రాయచోటి నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకునేందుకు రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రజలందరూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. బోయే రోజులలో రాష్ట్రం సుభిక్షంగా ఉండి అన్నమయ్య జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని స్వామి, అమ్మవార్లను వేడుకున్నానన్నారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీ వీరభద్రస్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు.

## భక్తజన సంద్రం.. అల్లాడుపల్లె క్షేత్రం



4 లో

# హర హర..శంభో శంకర అంటూ మారుమోగిన పొలతల క్షేత్రం









పెండ్లిమర్రి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

మండలంలోని గంగనపల్లె పంచాయతీలో వెలసిన శ్రీమల్లేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి సందర్భంగా బుదవారం హర హర శంభో శంకర అంటూ మారుమోగిభక్తులతో పోటెత్తింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మల్లేశ్వర స్వామికి పూజలు నిర్వహించారు.

**వైభవంగా కల్యాణం..** పొలతల మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో స్వామి వార్ల కల్యాణం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, పుత్తా నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి వైభవంగా కల్యాణం నిర్వహించారు. ఆలయ పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇందులో ఈవో కృష్ణానాయక్, సింగపూర్ రాజారెడ్డి, అన్నమయ్య, టీడీపీ నాయకులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పొలతల క్షేత్రం కాశినాయన ఆశ్రమంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అక్కదేవతల వద్ద మహిళలు కోనేర్లలో స్నానమాచరించి ఒరపడి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయంలోని చెట్టుకు ఊయలలు కట్టి తమ కోర్కెలు నెరవేర్చాలని కోరుకున్నారు.

**పొలతల క్షేత్రంలో వైద్యశిబిరం** పొలతల క్షేత్రంలో డా.ప్రసాద్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో పాల్గొని భక్తులు చికిత్సలు చేయించుకోవడం జరిగింది.

**పొలతల క్షేత్రంలో పారిశుద్ధ్యం** పొలతల క్షేత్రంలో పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులతో ఆలయ ఆవరణం పరిశుభ్రంగా చేయించారు. కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, పెండ్లిమర్రి సీఐ చల్లని దొర, ఎస్సై మధుసూదన్‌రెడ్డి, ఆధ్వర్యంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించారు. అలాగే ట్రాఫిక్ అంతరాయం కలగకుండా భక్తులకు పటిష్ట చర్యలు చేపట్టారు.

**వైభవంగా స్వామి వారి ఊరేగింపు** పొలతల క్షేత్రంలో ఆలయం నుంచి అక్కదేవతల గుడి వరకు స్వామి వారిని డప్పు, వాయిద్యాలతో స్వామి వారిని వైభవంగా ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి ఊరేగింపును తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మండలంలోని అన్ని శివాలయాలు, నాగాయపల్లె, వెల్లటూరు, మొయిళ్లకాల్వ తదితర ఆలయాలలో శివనామ స్మరణతో మారుమోగాయి.

## శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు

ఖాజీపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

హిందువుల ముఖ్యమైన పండుగల్లో మహా శివరాత్రి ఒకటి. ఏటా మాఘమాసంలో కృష్ణ పక్షంలో వచ్చే చతుర్ధశిని మహా శివరాత్రిగా జరుపుకుంటాం. ప్రతి నెల కృష్ణ చతుర్దశి నాడు మాస శివరాత్రి వస్తుంది. కానీ మాఘమాసంలో వచ్చే మాస శివరాత్రే మహా శివరాత్రి. మాఘమాస కృష్ణపక్ష చతుర్దశి రోజు అయిన ఈ శివరాత్రి నాడు చంద్రుడు ఆరుద్ర యుక్తుడై ఉండగా శివపార్వతుల కళ్యాణం జరిగిందని శివపురాణం ఉవాచ. మహా శివరాత్రి పర్వదినాన్ని అత్యంత విశిష్టమైనదిగా, పరమ పవిత్రమైనదిగా భావిస్తారు. శివరాత్రి రోజున ఉపవాసం ఉండి, జాగారం చేస్తే పాపాలన్నీ నశిస్తాయని, ముక్తి లభిస్తుందని భక్తుల నమ్మకం. మహా శివరాత్రి పర్వదినాన ఖాజీపేట మండలంలో నాగనాదేశ్వర కోనలోని పరమ శివునికి మరియు అగ్రహారం గ్రామంలోని పురాతన శివాలయంలోని శివునికి వేకువజామునుండే అభిషేకాలు మొదలయ్యాయి. లిగాష్టకం, శివ పంచాక్షరి, రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తుల శివనామ స్మరణతో ఆలయాలు మారుమోగాయి. భక్తుల పాలిట కల్పతరువు అయిన శివునికి ఈ శివరాత్రి విశిష్ట దినాన రోజంతా ప్రత్యేక పూజలు జరిపారు. శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. అగ్రహారం శివాలయం నందు ఖాజీపేట సర్పంచుల సంఘం అధ్యక్షుడు పైడేల శివరామిరెడ్డి దంపతులు, ఖాజీపేట ఎంపీటీసీ జంగిటి భార్గవి, శివప్రసాద్ దంపతులు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. శివాలయాల్లో పూజలు, భజనలతో భక్తాదులు జాగరణ చేశారు. ఏడాది పొడుగున ఏ పూజలు చేయనివారు కూడ మహా శివరాత్రి నాడు ఈశ్వరున్ని ప్రార్థించి శివ సన్నిధి పొందినట్లు పురాణాలలో ఎన్నో కలు ఉన్నాయి. ఆఖరికి పాపాత్ములు కూడ శివరాత్రి రోజున అనుకోకుండా నియమాలు పాటించినా సరే ముక్తి లభిస్తుంది అంటారు. ఈ మహా శివరాత్రి నాడు శివున్ని స్మరిస్తూ చేసిన పుణ్యకార్యం చిన్నదైనా వందరెట్లు ప్రతిఫలాన్ని ఇస్తుందని, చిన్నపాప కార్యం అయినా వంద రెట్ల పాపఫలితాన్ని కలిగిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. నాగనాదేశ్వరుని సన్నిధిలో దేవస్థానం వారు మరియు ఆర్యవైశ్య కమిటీ వారు కోన దగ్గరే ఉన్న కాశిరెడ్డినాయన ఆశ్రమం వారు భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. కొండపైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఏఈ తెలిపారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా విద్యుత్ శాఖ డీఈఈ రవీంద్ర, శ్రీనివాసుల రెడ్డి, బాధ్య ఏఈఈ నాగరాజులు ఏర్పాట్లు చేశారు. ఖాజీపేట సీఐ మోహన్ తమ సిబ్బందితో ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేశారు.



## శివనామ స్మరణతో మారుమోగిన శైవక్షేత్రాలు

**అత్తిరాల మడుగు, గుండాల కోనలో వేలాది మంది భక్తులు పుణ్యస్నానాలు**

**అత్తిరాలకు పోటెత్తిన భక్తులు**

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



పవిత్ర శివరాత్రి పర్వదినాన శైవ క్షేత్రాలు శివనామ స్మరణతో మారుమోగాయి. బుధవారం తెల్లవారుజాము నుంచే ప్రముఖ పుణ్యక్షేత్రం అత్తిరాల త్రేతేశ్వర స్వామికి భక్తులు పోటెత్తారు. బాహుదా నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు. అత్తిరాలలో ఆలయ కమిటి లేకపోవడంతో అధికారులు బారికేడింగ్, ఇతర ఏర్పాట్లలో విఫలం కావడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. వేలాదిగా తరలి రావడంతో క్యూలో గంటల తరబడి దర్శణానికి భక్తులు అష్టకష్టాలు పడ్డారు. భక్త కన్నప్ప జన్మించిన ఊటుకూరులో రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ పార్వతుల కళ్యాణం ఘనంగా జరిగింది. అలాగే రాజంపేట శివాలయం, గండ్లేరు అగస్త్యేశ్వర ఆలయం, మందపల్లె కాలేశ్వర స్వామి ఆలయంలో భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజంపేట పట్టణంలోని ఈడిపాళెంలో బాల సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో మంచులింగం భక్తులకు పరవశానికి గురి చేసింది. సాయి నగర్‌లోని బ్రహ్మ కుమారీల ఆశ్రమంలో జ్యోతిర్లింగాల చిత్రాలతో పాటు ప్రత్యేక శివలింగాన్ని ఏర్పాటుచేయడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. జ్యోతిర్లింగాలను ఇక్కడే చూసినట్లు పరవశించారు. అత్తిరాలలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో ముకుంద మల్లేశ్వరి స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. బంగారు పల్లె త్రికోటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్తిరాలలో జగన్‌మోహన్‌రాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. శైవక్షేత్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాజంపేట సబ్ కలెక్టర్ నైదియా దేవి పర్యటించారు. అధికారుల హెచ్చరికలతో ఓబుళవారి పల్లె మండలం వై.కోటలోని గుండాల కోనకు భక్తులు ఏనుగుల భయంతో తరలి వెళ్లలేదు.

## పోలీసులు అదుపులో పోసాని మురళి కృష్ణ

**నేడు రైల్వే కోడూరులో కోర్టులో హాజరు పరచనున్న పోలీసులు**

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

సినీ నటుడు వైసిపి నేత పోసాని మురళీకృష్ణను జిల్లా చెందిన పోలీసులు హైదరాబాద్లో అదుపులోకి తీసుకున్నారు. ఉమ్మడి కడప జిల్లాలోని ఓబులవారిపల్లెలో పోసాని మురళీకృష్ణ పై కేసు ఉన్నట్లు సమాచారం. దీంతో అన్నమ జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకొని ఇక్కడకు తరలిస్తున్నారు. గురువారం ఉదయం కోర్టులో హాజరు పరిచే అవకాశం ఉందని తెలిసింది. ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్లో కాకుండా జిల్లాలో ఇంకా ఎక్కడైనా కేసులు ఉన్నాయా లేదా అన్నది పూర్తి సమాచారం తెలియ రాలేదు.

## అత్యాధునిక కంటి ఆసుపత్రిని ప్రారంభించిన మాజీ సిఎం జగన్



పులివెందుల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :

పట్టణంలోని గుంత బజార్ నందు వైఎస్ఆర్ ఫౌండేషన్ మరియు ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వైఎస్ రాజారెడ్డి కంటి ఆసుపత్రిని బుదవారం ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఎల్ వి ప్రసాద్ సంస్థ ప్రతినిధులు ప్రారంభానికి విచ్చేసిన మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు.ఆసుపత్రినీ ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆసుపత్రి లోని అన్ని విభాగాలను తిరిగి పరిశీలించారు. ఆసుపత్రి నందు ప్రజలకు అందుబాటు లోకి రానున్న అత్యాధునిక సేవల గురించి సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వయంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. బుధవారం ఇద్దరికీ ఆసుపత్రి నందు కంటి ఆపరేషన్ లు నిర్వహిస్తున్నట్లు సిబ్బంది తెలిపారు. ఆపరేషన్ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతూ పులివెందుల ప్రజలకు అత్యాధునిక సాంకేతిక విధానంలో తక్కువ ఖర్చుకు మెరుగైన వైద్యాన్ని అందించాలి అని కోరారు. ప్రారంభానికి విచ్చేసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డినీ కలిసేందుకు పెద్ద ఎత్తున వైకాపా నాయకులు కార్యకర్తలు ,అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.అందరినీ అప్యాయంగా పలకరించారు.ఆసుపత్రి నందు సిబ్బందితో కలిసి సెల్ఫీలు దిగుతూ అందరినీ పలకరిస్తూ ముందుకు సాగారు.అనంతరం హెలికాప్టర్ ద్వారా బెంగళూరు కు బయలు దేరి వెళ్లారు.దీనితో పులివెందులలో రెండు రోజుల పర్యటన ముగిసింది.ఈ కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి,వైకాపా నాయకులు ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్,మున్సిపల్ వైస్ ఛైర్మెన్ హాఫీజ్ వైకాపా నాయకులు హాల్ గంగాధర్ రెడ్డి , ఓతూరు రసూల్ తదితర నాయకులు పాల్గొన్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మంగళ వారం రాత్రి నుంచి తీవ్ర జ్వరానికి గురి అయ్యారు. తీవ్ర అస్వస్థతకు గురి అయిన కార్యకర్తలకు అందుబాటులో వుండి అప్యాయంగా పలకరించారు. తీవ్ర జ్వరం లో కూడా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## మనుషులను చంపిన ప్రాంతంలోని ఏనుగులు సంచారం : రేంజర్ శ్యాంసుందర్

రైల్వేకోడూరు ఫిబ్రవరి 26 ప్రభాత వార్త



నియోజకవర్గంలోని వైకోట అటవీ సమీప ప్రాంతంలో మంగళవారం జరిగిన ఏనుగుల దాడిలో ముగ్గురు మృతి చెందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో కోడూరు అటవీ శాఖ అధికారి పిఏ శ్యాంసుందర్ మాట్లాడుతూ మనుష్యులను ఎక్కడ త్రొక్కి చంపాయో ఆ ప్రాంతము నందు సంచరిస్తున్నాయని రేంజర్ శ్యాంసుందర్ తెలిపారు. ముఖ్యంగా గత ఈ ప్రాంతం నందు ఉన్న పురాతన వినాయకుడి గుడి ప్రాంతం నందు అలంకరింపబడిన వస్తువులను రాళ్లను ఏనుగుల మంద దాడి చేసి పగలగొట్టినట్లు ఆయన తెలిపారు. ప్రాంతం నందు ఈ ప్రాంతం నందు కట్టుదిట్టమైన పోలీసు భద్రత, టాస్క్ ఫోర్స్ ,అటవిశాఖ అధికారులతో కాపు కాస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా అనుమతులు లేకుండా అటవీ ప్రాంతంలోకి ఎవరు రాకూడదన్న ఆదేశాలను రాజంపేట డిఎస్ ఓ జగన్నాథ్ సింగ్ ఆదేశాల మేరకు ఈ ప్రాంతం నందు ఎవ్వరిని ఎక్కడికి వెళ్ళకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఇందులో టాస్క్ ఫోర్స్ అధికారి కృపానందం, రూరల్ సీఐ వెంకటేశ్వర్లు, ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ నాయుడు తోపాటు డిప్యూటీ రేంజర్ గురవయ్య, ఎఫ్ బి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# మల్లయ్య కొండకు పోటెత్తిన జన సందోహం

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్యకొండలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా కనీవినీ ఎరుగని రీతిలో భక్తులు పోటెత్తారు. అడుగడుగునా శివనామ స్మరణతో మల్లయ్య కొండ మారు మ్రోగింది. ఉదయం నుండి ఒక్కసారిగా భక్తులు తరలి రావడంతో ఆలయంలో స్వామి దర్శనానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలీసులు, నిర్వాహక కమిటీ సభ్యులు చొరవతో క్యూ లైన్ల వద్ద స్వామి దర్శనానికి భక్తులను కంట్రోల్ చేయడానికి శ్రమకోర్చాల్సి వచ్చింది. ఉదయం తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయచంద్ర రెడ్డి, కల్పనా రెడ్డి దంపతులు తమ అనుచర వర్గంతో కొండ కింద నుండి కాలినడకన కొండకు చేరి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పొందారు. ఉదయమే ఎమ్మెల్యే భార్య కవితమ్మ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా మధ్యాహ్నం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి తన అనుచర వర్గంతో కాలినడకన మల్లయ్య కొండ చేరి స్వామివారి దర్శనం చేసుకున్నారు. బిజెపి రాష్ట్ర నాయకుడు చల్లపల్లి నరసింహారెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్, జనసేన తంబళ్లపల్లె ఇంచార్జ్ సాయినాథ్, పలువురు ప్రముఖ నాయకులు, ఉన్నతాధికారులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పుష్పాలంకరణ బెంగుళూరు మల్లికార్జునరెడ్డి ఏర్పాటు చేయగా స్వామి వారికి ఈవో మునిరాజా, కొండకిట్ట ఆధ్వర్యంలో అర్చకులు చింతర్ల మల్లికార్జున స్వామి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అదేవిధంగా గౌరమ్మ గుడి, వెలుగు మల్లమ్మ ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు సంతాన ప్రాప్తి కోసం మహిళలు సాష్టాంగ ప్రణామాలు, ఊయలలు నిర్మించారు. వేలాది మంది భక్తులు తలనీలాలు సమర్పించి స్వామి వారి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భక్తులు తరలి రావడం తో మల్లయ్య కొండ భక్తులతో కిటకిటలాడింది. మదనపల్లె వన్ డిపో 30,కనుగొండ మద్దిరెడ్డి మూడు ఉచిత బస్ సర్వీసులు ఏర్పాటు చేశారు. రాత్రికి స్వామివారి రథోత్సవం, కళ్యాణోత్సవం వైభవంగా జరుగుతుంది.



కాలినడకన తంబళ్లపల్లి టిడిపి ఇంచార్జ్ జెసిఆర్

## అమ్మవారికి మందహాస మండపం వితరణ

**లక్కిరెడ్డిపల్లె ఫిబ్రవరి 26 ప్రభాత వార్త**



మండలంలోని గొల్లపల్లి గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి అనంతపురం ఈడిగపల్లెలో యూపీ స్కూల్లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు వీరబల్లి వెంకటరమణ అమ్మవారికి మందహాసం మండపం పూజ గది 50 వేల రూపాయలు ఖర్చుపెట్టి చేయించి వితరణ చేశారని అమ్మవారి పూజారి సెల్లు సురేంద్ర తెలిపారు గొల్లపల్లి లో ఉండే అమ్మవారు జాతర అనంతరం పెట్టెలో బోర్ల పెడతారు జాతర వచ్చే సమయంలో అమ్మవారిని వెలికి తీసి ఈ పూజా మందిరంలో పెట్టాలని వెంకటరమణ మందహాసం మండపాన్ని ఏర్పాటు చేయించాలని ఆయన తెలిపారు.

## పులివెందులలో భారీ అగ్ని ప్రమాదం



**పులివెందుల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

పులివెందుల పట్టణంలో షాట్ సర్క్యూట్‌తో ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో లక్షల రూపాయల్లో ఆస్తి నష్టం జరిగింది.వివరాల్లోకి వెళితే పట్టణంలోని మెయిన్‌బజార్‌లో మిట్టా చంద్రశేఖర్ చెందిన చందు ప్లాస్టిక్ అండ్ జనరల్ స్టోర్‌లో బుధవారం షాట్ సర్క్యూట్ జరిగింది. షాప్‌లోని రెండవ అంతస్తు నుంచి పొగ రావడం గమనించి యజమాని చంద్ర శేఖర్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పడానికి ప్రయత్నించారు. అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేయడానికి దాదాపు పది గంటల పాటు శ్రమ పడాల్సి వచ్చింది. షాపులో ప్లాస్టిక్, తాళ్ళు సామగ్రి వుండటం వలన షాపు అంత స్వల్ప వ్యవధిలోనే మూడు అంతస్తులు మంటలు చెలరేగాయి. దాదాపు లక్షల రూపాయలు నష్టం వాటిల్లింది. యజమాని చంద్ర శేఖర్ చెప్పిన వివరాల మేరకు ఇంటిలో 30 లక్షలు నగదు, 20 తులాల బంగారం ఉన్నింది అని దానితో పాటు 30 లక్షల రూపాయలు సరుకు ఉన్నింది అని అంతా నష్టపోయాను అని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదం సంభవించింది అన్న విషయం తెలుసుకొని వైసిపి నాయకులు వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, తెదేపా నాయకులు అసెంబ్లీ ఇన్చార్జి బీటెక్ రవి లు సందర్శించి ప్రమాదం పై విచారం వ్యక్తం చేశారు.

**భీమా చేయకపోవడం భాధా కరం**

షాట్ సర్క్యూట్ ద్వారా మంటలు చెలరేగి షాపు దగ్ధం అయ్యి యజమాని లక్షల రూపాయలు నష్టం వాటిల్లడం బాధాకర విషయమని నియోజక వర్గ ఇన్చార్జి బీటెక్ రవి అన్నారు. షాపు యజమాని నీ పరామర్శించి ప్రభుత్వం నుంచి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్బంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ యజమాని అవగాహన లేక పోవడం వలన ఇన్స్యూరెన్స్ చేయలేదు అని దీనితో నష్ట పరిహారం వచ్చే అవకాశం లేదు అని కానీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఏవిధంగా నష్ట పరిహారం వచ్చే మార్గాలు వున్నాయో చూసి వచ్చేలా చేస్తాను అని లేకపోతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సిఎం సహాయ నిధి నుంచి అయిన నష్ట పరిహారం వచ్చేలా చేసి ఆదుకుంటాను అని యజమాని చంద్ర శేఖర్‌కు ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తూ మధు సుధన్ రెడ్డి,మైనార్టీ నాయకులు మహబూబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

పట్టణంలోని శిల్పారామంలో బుధవారం మహా శివరాత్రి పండుగ సందర్భంగా నిర్వహించిన సాంస్క ృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వేంపల్లి కి చెందిన సంసిద్ సతీష్ రెడ్డి స్కూల్ వారి చిన్నారులచే శబరిష్ డ్యాన్స్ మాష్టర అధ్వర్యంలో వేసిన శివరాత్రి పాటలకు మరియు సినిమా పాటలకు చేసిన నృత్య ప్రదర్శనలుఏకదంతాయ, వక్రతుండాయ, బంగారా బంగారా, బోలా శంకర, గందసిరి వనమాల, ధన ధన.. ధన్ ధన ధన.. ధన్ ధన ధన ధనారె తదితర పాటలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి ప్రమీల దేవి, నృత్య శిక్షకుడు శబరిష్ ,పరిపాలనా అధికారి సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మహా శివుడుని దర్శించుకున్న సీఐ, ఎస్సై

**రామసముద్రం ఫిబ్రవరి 26ప్రభాతవార్త**



శివరాత్రి పర్వదినాన పరమశివుని ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలందరిపై వుండాలని, వాల్మీకి ఋషి ప్రతిష్టించిన పురాతన శివాలయంలో ఉన్న శివయ్యను మహా శివరాత్రి పర్వదినం రోజున కలిసి దర్శించుకోవడం సంతోషంగా వుందన్నారు. బుధవారం నాడు మహా శివరాత్రి సందర్బంగా పురాతన కాలంనాటి బల్లసముద్రం వాళీశ్వర ఆలయం దర్శించి పూజా కార్యక్రమాలలో సీఐ, ఎస్సై పాల్గొన్నారు. ఈ సందర్బంగా సీఐ సత్యనారాయణ, ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలను ఆ మహాదేవుడు చల్లగా చూడాలని అన్నారు. పరమేశ్వరుని ఆశీస్సులతో మండల ప్రజలు చల్లగా ఉండాలన్నారు. గొడవలు పడకుండా, కక్ష సాధింపులు పెట్టుకోకుండా అందరూ కలిసి కట్టుగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమణా రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్దవటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**సిద్దవటం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**



సిద్దవటేశ్వరుని సన్నిధిలో టీడీపీ నాయకులు పూజలు సిద్దవటం పెన్నానది ఒడ్డున వెలసిన కామాక్షి సమేత శ్రీ సిద్దవటేశ్వరుని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రి పండగ పురస్కరించుకొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మరియు బాల బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి నాగరాజు, బండి బాబు, బండారు సత్యనారాయణ, బీగాల వాసు, అతికార సుబ్బరాయుడు, శాదా సురేష్, కొట్టే రాజేష్, పుత్త రాజు పాల్గొన్నారు.

# హర హర శంభో శంకర

**నిమ్మనపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



శివుడు బోలో శంకరుడు భక్తవ శంకరుడు ఆకు పండు పుష్పం నీరు ఇలా ఏమిచ్చినా మనసారా మొక్కిన భక్తులను కరుణిస్తాడు శివుడు. మహాశివరాత్రి సందర్భంగా నిమ్మనపల్లి మండలంలో సోమేశ్వరుడు ఒట్ల వంకలోను తవలం అటవీ ప్రాంతంలో మల్లేశ్వరుడు మహాశివరాత్రికి హోమాలు రుద్రాభిషేకాలు పూజలు అభిషేకాలు ఘనంగా బుధవారం జరిగాయి సోమేశ్వర ఆలయం నందు అజయ స్వామి ఆధ్వర్యంలో భక్తదులు పాల్గొని శివుని కృపకు పాత్రులు అయ్యారు ఈ సందర్భంగా హోమాలు అన్నదానం జరగ్గా తవలం శివాలయంలో శివపార్వతుల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది వేలాదిమంది దైవ కార్యక్రమంలో పాల్గొని భోజనాలు చేశారు ఆర్టీసీ బస్సులు నడిచాయి పోలీసులు బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాత్కాలిక దేవాలయ చైర్మన్ మేషరామకృష్ణ సర్పంచి రెడ్డప్ప అన్నదాన ధర్మకర్త సీఎం రెడ్డప్పరెడ్డి తో పాటు భక్తాదులు పాల్గొన్నారు. కళ్యాణ్ ఉత్సవం వేద పండితులు నరసింహ స్వామి శంకర స్వామి రెడ్డప్ప స్వామి తదితరులచే వందలాదిమంది సమక్షంలో శివపార్వతులకు కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది

## అన్నదానం గొప్ప పుణ్యకార్యం



**రామాపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. ఆయన సోదరుడు డాక్టర్ లక్ష్మి ప్రసాద్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా రామాపురం మండలం, నల్ల గుట్ట పల్లి పంచాయతీ కర్ణపు వాండ్ల పల్లి కర్ణపు రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కల్ప నాయుని చెరువు గ్రామంలో వెలసిన శివాలయం నందు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో కూడా మంత్రి మడ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని అన్నదానం చేశారు. ఈ సందర్బంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... మహాశివరాత్రి సందర్భంగా శివాలయం నందు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి వెంకట్రామిరెడ్డి టిడిపి నాయకులు, దిలీప్ యాదవ్ రామ్మోహన్ రెడ్డి శివ శంకర్ రెడ్డి రామచంద్రయ్య రాజు సురేందర్‌రెడ్డి శివారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనుల పండుగ శివపార్వతుల కళ్యాణోత్సవం

**రామాపురం; ఫిబ్రవరి 26, ప్రభాత వార్త**



గంగాభవాని సమేత మూలస్థానేశ్వర శివాలయంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు మండలంలోని హసనాపురం పంచాయతీలో వెలసిన గంగా భవాని సమేత మూలస్థానేశ్వర్ ఆలయంలో హోమాలు క్లాస్ వనకాంట్రాక్టర్ పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి నిషితరెడ్డిల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం హోమాలు మహేశ్వర్ రెడ్డి సతీమణి సుభద్ర రోహిత్ రెడ్డి నిశ్చితారెడ్డి వెంకటరెడ్డి సత్యవతమ్మ హరినాథ్ రెడ్డి దంపతులు చలమారెడ్డి విజయలక్ష్మి ప్రభాకర్ రెడ్డి హరిణిల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు కళ్యాణోత్సవానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం హోమాలు గణపతి హోమం లక్ష్మీ గణపతి హోమం రుద్ర హోమం పంచ సూత్ర హోమం సుదర్శన హోమం నవగ్రహ హోమం పూర్ణాహుతి హోమాలు తిరుపతి తెనాలి పట్టణానికి చెందిన వేద పండితులచే విష్ణుభట్ల లక్ష్మీపతి సోమయాజులు గొల్లపూడి సాయిరాం అవధాని రెడ్ల చింతల వెంకట వల్లభ అవధాని నాగకృష్ణ అవధాని ఆధ్వర్యంలో హోమాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్బంగా ఉదయం నుంచి శివాలయాలలో గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శివపార్వతుల కళ్యాణంలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి లు పాల్గొన్నారు గొల్లపల్లి కి చెందిన హరినాథరెడ్డి అమర్నాథ్ రెడ్డిలు లు శివాలయం కు వచ్చిన భక్తులకుఅన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు అలాగే పాత మీద పల్లెలో శివాలయం నందు బండి నాగేశ్వరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు మనలో శివాలయం మండలంలో పలు గ్రామాలలో శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వంకలు, వాగులను కబ్జాకోరల నుంచి కాపాడాలి

**ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**

**మదనపల్లె, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**



మదనపల్లె రూరల్ మండలం తట్టివారిపల్లె పంచాయితీలో అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాలను అడ్డుకోబోయిన రెవెన్యూ అధికారులపై భూ ఆక్రమణదారులు రెవెన్యూ అధికారులపై దాడి చేయడాన్ని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. అధికారులపై దాడిన చేసిన భూ అక్రమణ దారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి న్యాయస్థానంలో కఠినంగా శిక్షలు పడేలా పోలీసులు చూడాలని సాంబశివ కోరారు. పట్టణ పరిసర ప్రాంతాల్లోని గుట్టలు, వాగులు, వంకలను అవినీతి రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఆక్రమణలకు గురైవుతున్నాయని తెలిపారు. పోలీసులు భూ అక్రమణ దారులపై కఠినంగా హెచ్చరిస్తున్నా కబ్జాలు యదేచ్ఛగా జరుగుతున్నాయని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రెవెన్యూ అధికారులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని విలువైన ప్రభుత్వ భూములను ప్రజా భవిష్యత్తు అవసరాల కోసం కాపాడాలని కోరారు.

## సంగమేశ్వరుని దర్శించుకున్న భక్తులు

**వీరాపునాయునిపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**



పాపాగ్ని నది ఒడ్డున వెలసిన శ్రీ సంగమేశ్వర దేవాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీ సంగమేశ్వర స్వామి, పార్వతి దేవి లను దర్శించుకున్నారు శంభో శంకర అనే నిదానాలతో ఆలయ పరిసర ప్రాంతాలు ప్రాంతాలు మారుమోగాయి. ఈ సందర్భంగా ఆలయానికి కమలాపురం ఎమ్మెల్యే పుత్రా చైతన్య కుమార్ రెడ్డి విచ్చేసి సంగమేశ్వర స్వామి, పార్వతి దేవిలను దర్శించుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా సంగమేశ్వర దేవాలయాలకు విచ్చేసిన కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య కుమార్ రెడ్డిని ఆలయ కమిటీ వారు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ కమిటీ అక్కడ ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్య శర్మ తీర్థ ప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా ఆలయ కమిటీ వారు ఇక్కడకు విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకున్నారు ఎస్సై మంజునాథ్ తన సిబ్బందితో ఇక్కడ విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కోకుండా చూసుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురి గాయాలు

**ముద్దనూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

మండలంలోని యామవరం గ్రామ సమీపన మంగళవారం రాత్రి ద్విచక్ర వాహనంలో వెళుతుండగా రోడ్డు ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. వివరాల్లోకి వెళితే అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన ఇద్దరు యువకులు ముద్దనూరు మండలంలోని బొందల కుంట గ్రామానికి తమ కుటుంబ సభ్యులను కలిసేందుకు వచ్చి తిరిగి వెళుతుండగా యామవరం గ్రామ సమీపంలో కడప తాడిపత్రి జాతీయ రహదారిపై జీఎన్ఎస్ ప్రధాన కాలువ దగ్గర రోడ్డుపై మట్టి కుప్ప వేయడంతో బైక్ అదుపుతప్పిన ప్రమాదంలో తాజుద్దీన్ కి కాలు ఫ్రాక్చర్ అయ్యి మరో వ్యక్తి నరసింహులుకు వెన్నుముక దగ్గర గాయాలయ్యాయి. 108 వాహనం ద్వారా పొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం అనంతపురంకు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## మహా శివరాత్రి సందర్భంగా పోటెత్తిన శైవక్షేత్రాలు



**గాలివీడు, ఫిబ్రవరి 26(ప్రభాతవార్త):**

మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. మండలంలోని గండిమడుగు శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయం గొట్టివీడు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, అరవీడు శివాలయాల్లో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనామస్మరణలతో ఆలయాలు మార్మోగాయి. పరమశివునికి ఇష్టమైన రోజుగా చెప్పుకునే మహాశివరాత్రి రోజున ఇష్టదైవాన్ని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే శివుని దర్శనం కోసం భక్తులు క్యూగట్టారు. గండిమడుగు ఉమామహేశ్వర ఆలయంలో డీలర్ వెంకటరమణారెడ్డి, శ్రీరామా జ్యువెలరీ ఆర్యశంకర్, పలువురు భక్తులకు అన్నప్రసాదాల వితరణ గావించగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నీటిపొట్లాలను పంపిణీ చేశారు.

## శివ నామస్మరణలతో మార్మోగిన మృకుండాశ్రమం

**ఒంటిమిట్ట ఫిభ్రవరి26 ప్రభాతవార్త:**



మండలంలోని కొత్తమధవరం సమీపంలో వున్న మృకుండాశ్రమం భక్తుల శివనామస్మరణలతో మార్మోగింది. మహా శివరాత్రి సందర్భంగా బుధవారం మండలంలోని అన్ని శివాలయాలు భక్తులతో నిండిపోమాయి. మృకుండాశ్రమంలో వేకుకజామునే అర్చకులు స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామునుంచే భక్తులు బారులుతీర స్వామి వారిని దరి ్శంచుకున్నరు. ఈ సందర్భంగా మహిళలు దీపాలు వెలిగించారు. ఆలయ కమిటి వారు భక్తులకు ఆన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి శివపార్వతులకు కల్యాణం నిర్వహించారు. కల్యాణం ఆత్యంత వైభవంగా నిర్వహించారు. రాత్రి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలాగే ఒంటిమిట్ట కోదండరామాలయంలోవున్న రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలాగే ఆంజనేయస్వామి ఆలయంలో వున్న పరమశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలాగే ఒంటిమిట్ట చెరువు కట్ట పై వున్న శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.భక్తులకు ఆన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి, భక్తులు పాల్గొన్నారు.

## శివ నామస్మరణలతో మార్మోగిన శివాలయాలు

**రైల్వేకోడూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త...**



మండలంలోని శ్రీ భుజంగేశ్వర దేవాలయం రాఘవ రాజపురంలోని శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో గురువారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేలాది మంది భక్తులు శివాలయాల్లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు పట్టణంలోని శివాలయంలో తెల్లవారుజాము నుండి భక్తులు శివాలయం వద్ద బారులు తీరి శివనామస్మరణతో భుజంగేశ్వర దేవాలయములో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యంగా మండలములోని పలు గ్రామాల నుండి వేలాది మంది భక్తులు రావడంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ఉంగరాల బ్రదర్స్, కొప్పరపు అరవింద్, నవీన్, హేమ రాజ్ లు చక్కటి ఏర్పాట్లను చేశారు. అదేవిధంగా వచ్చిన భక్తులకు అల్పా హార విందు, మధ్యాహ్న భోజనం, మజ్జిగ తదితర ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి లోటు లేకుండా చేయడంలో ఈ ఏడాది మహాశి వరాత్రి కాను కగా భుజంగేశ్వర దేవాలయంలో ఏర్పాటు చేశారు. ముఖ్యంగా మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి వేకువజామున ఏకాదశ రుద్రాభిషేకాలు, ప్రత్యేక అలంకారంలో శ్రీ భువనేశ్వరి దేవి సమేత శ్రీ భుజంగేశ్వర స్వామి విగ్రహాలను అలంకరించి స్వామివారి ప్రసాదాలను వచ్చిన భక్తులకు అందజేశారు. అదేవిధంగా హర హర మహాదేవ శంభో శంకర అంటూ భారీ ఎత్తున నినాదాలు చేయడంతో ఒక్కసారిగా శివాలయం మార్మోగింది. అనంతరం రాఘవ రాజా పురంలోని శ్రీ భ్రమరాంబిక మల్లి కార్జున ఆలయంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం నిర్వహించి భక్తులకు కనువిందు చేశారు. అనంతరం అర్చకులు మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి

**నిమ్మనపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

నిమ్మనపల్లి మండలం బండ్లపై పంచాయతీ బోయకొండ గంగమ్మ ఆర్చి దగ్గర ట్రాక్టర్ ప్రమాదం బుధవారం జరిగినట్లు ఎస్సై తిప్పయ్య స్వామి తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం ట్రాక్టర్ డ్రైవర్ దీపక్ ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తి పొడన్ వీరు ఇరువురు రాచవేటివారిపల్లె చంద్రారెడ్డి ఇటుకల ఫ్యాక్టరీలో పనిచేస్తూ ఇటుకలు బండ్లపై గ్రామానికి చేర్చి తిరుగు ప్రయాణంలో ఆర్చి వద్ద ట్రాక్టర్ జరిగిన ప్రమాదంలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తి పొడన్ అక్కడికక్కడే చనిపోగా డ్రైవర్ పరారైనట్లు ఎస్సై తెలిపారు.

## మహాశివరాత్రికి భక్తులకు అన్నదానం

**కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**



మహాశివరాత్రి పర్వాదినాన్ని పురస్కరించుకుని పొలతల మల్లీశ్వర స్వామి రజక సేవాసమితి అద్వర్యంలో బుధవారం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పొలతల మల్లీశ్వర స్వామి రజక సేవాసమితి అధ్యక్షులు మల్లయ్య మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పొలతలలో భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. ఆనవాయితీగా ఈ ఎడాది కూడా పెద్దఎత్తున అన్నదానం చేశామన్నారు. భక్తులకు కొంగుబంగారమైన మల్లేశ్వరస్వామి సన్నిధిలో అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, సి.మల్లేష్, సి.కొండయ్య, ఎం.శివశంకర్, రెడ్డయ్య, సుబ్బారాయుడు, సి.హనుమంతు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటర్ హాల్ టికెట్స్ సెంటర్లు నుండి పొందవచ్చు

**రాయచోటి జనవరి 26 ప్రభాతవార్త**

మార్చ్ 03 తేది నుండి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం వారు నిర్వహించతిశివిళీళీ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చ్ 2025 కు సంబంధించిన స్టూడెంట్స్ హాల్టికెట్స్ వారి స్టడీ సెంటర్ నుండి పొందవచ్చని ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం రాష్ట్ర సంచాలకులు నరసింహ రావు ఒక ప్రకటనలో తెలియజేసిరి. మరియు హల్ టికెట్లను https://www.apopenschool.apgov.in నుండి నేరుగా కూడా పొందవచ్చున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం మరియు జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస రాజు మాట్లాడుతూ పరీక్షా తేదీలలో ఉదయం 9 గంటలకు కచ్చితంగా చేరుకోవాలన్నారు. పరీక్షలకు ఏట్టి పరిస్థితుల్లో ఆలస్యంగా రాకూడదన్నారు.పరీక్ష హాల్‌లోనికి ఏ విద్యార్థి కూడా సెల్‌ఫోన్ కానీ, ఎలక్ట్రానిక్ వస్తువులు కానీ తీసుకురాకూడదన్నారు.

## ఇంజనీరింగ్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**రాయచోటి ఫిబ్రవరి 26 ప్రభాత వార్త**



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, జేఎన్టీయూ యూనివర్సిటీ విడుదల చేసిన ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ యూనివర్సిటీ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఎస్. సన 92 తో మొదటి ర్యాంకు , కే యోగదీపిక 90.4 తో రెండవ ర్యాంకు ఎస్. సామియా 89.7తో మూడవ ర్యాంకు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో యు. తపస్విని 89.5 తో మొదటి ర్యాంకు, పి.లక్ష్మీదేవి 83.8 తో రెండవ ర్యాంకు, బి అంజలి 80తో మూడవ ర్యాంకు మరియు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నుండి జి.మహేష్ 78 సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రగామిగా నిలిచారని తెలియజేశారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. నాగేంద్ర,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి శుభహాన్ , ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాధిపతి కరుణాకర్, మెకానికల్ విభాగాధిపతి శ్రావణ్ మరియు అధ్యాపకులు అభినందించారు.

## అన్నదానం కన్నా మించిన దానం లేదు

**రాయచోటి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమని విఆర్డియెస్ సురేంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా వంగిమల్ల గ్రామం దుగ్గనపల్లిలో వెలసిన గుర్రప్ప దేవాలయంలోవేద పండితులు పెద్ద ఎత్తున పూజలు ఏర్పాటు చేసి ఆలయంలో కళ్యాణం నిర్వహించారు గ్రామంలోని పురవీదుల్లో బాణా సంచా కాలుస్తూ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు.

## గంగమ్మను దర్శించుకున్న కమలాపురం ఎమ్మెల్యే

**వీరాపునాయునిపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**



మండలంలోని తలపనూరు గ్రామంలో వెలసిన శ్రీ గంగమ్మ తల్లి వార్షికోత్సవ కార్యక్రమానికి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యకుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి శివమారుతి రెడ్డి, జిల్లా ఆలయ పరిరక్షణ కమిటీ జాయింట్ సెక్రటరీ శివ ప్రసాద్ రెడ్డి, ఆలయ నిర్వాహకులు నాగిరెడ్డి, శంబురెడ్డి మరియు గ్రామ ప్రజలు కమలాపురం ఎమ్మెల్యే చైతన్య కుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గంగమ్మ తల్లిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన బండలాగుడు పోటీలను ప్రారంభించారు.

## భక్తులతో కిక్కిరిసిన శైవ క్షేత్రాలు



**తొండూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం తొండూరు మండలం లోని శైవక్షేత్రాలు శివనామ స్మరణతో మారుమోగాయి. వేకువ జాము నుంచి భక్తులు తండోప తండాలు గా తరలి వచ్చి శివ నామ స్మరణ లో మునిగిపోయారు. ముఖ్యంగా ఊడ వగండ్ల గ్రామంలోని కన్యకలచెలిమ లో ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలు చూపరులను ఆకట్టుకున్నాయి. నమక, చమక సహిత రుద్రాభిషేకాలు, లింగోద్భవ పూజలు, బిల్వపత్రార్చనలు, పంచామృతాభిషేకాలు చేశారు. భక్తులకు బారికేడ్లు, చలువపందిళ్లు, మంచినీటి, మజ్జిగ, అన్నదాన సదుపాయాలు కల్పించారు.

## కొండ కింద వేలాది శివ భక్తులకు అన్నదానం

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మల్లికార్జున స్వామి అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో కొండ కింద మదాతంబావి వద్ద వేలాది మందికి అన్నదానం చేయడం చారిత్రాత్మకం. ఈ కార్యక్రమం నిర్వహణకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి వారం రోజుల నుండి కష్టపడి ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రతి ఒక్క భక్తునికి భోజన ఏర్పాటు చేయడంపై హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**పీలేరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**



పట్టణంలోని బ్రాహ్మణ విధులు వెలిసిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం అర్చకులు కుమారస్వామి ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం నేల తాళాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు . ఈ కళ్యాణం లో పలువురు దంపతులు పాల్గొన్నారు.ఈ కళ్యాణోత్సవం తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

